www.kalamjyothi.com

# కలంజ్యోతి

రేపటి కోసం

గురువారం

22 మే
2025



MD's Foreword

Raghupathi Uppula

**USM SERVICES PRIVATE LIMITED**



www.kalamjyothi.com

# కలంజ్యోతి

రేపటి కోసం

గురువారం

22 మే 2025




# హనుమాన్ పెద్ద జయంతి

**కలం జ్యోతి , మల్యాల :** తెలంగాణ రాష్ట్రంలో ప్రసిద్ధి గాంచిన పుణ్య క్షేత్రం శ్రీ కొండగట్టు ఆంజనేయ స్వామి దేవస్థానంలో హనుమాన్ జయంతి ఉత్సవమును అంగరంగా వైభవంగా వేడుకలు నిర్వహించారు.

**పండ్ల అలంకరణలో కొండగట్టు " అంజన్న "**

ఉత్సవాలను పురస్కరించుకొని శ్రీ ఆంజనేయ స్వామి " మూలవి రాట్ " కు పండ్లతో అలంకరణలో చేసి అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం భక్తులకు దర్శనమిచ్చాడు. ఈ జయంతి ఉత్స వాలము ఇతర రాష్ట్రల మరియు జిల్లాల నుండి కొండగట్టు అంజన్న సన్నిధికి తండోప తండాలుగా దీక్షాపరులు తరలివస్తున్నారు. స్వామి వారిని దర్శించుకొని మాల విరమణ చేస్తు,మొక్కులు తీర్చుకున్నారు. జయంతి కోసం భక్తులు, దీక్షాపరులు వాహనాలు, క శనివారం సాయంత్రం నుంచి భక్తుల రద్దీ పెరిగింది. లక్షలాది దీక్ష పరులు కొండకు తరలివస్తున్నారు. దీంతో కొండంతా కాషాయయంగా మారింది. కలెక్టర్ సత్యప్రసాద్ కొండపై అధికారులతో కలసి ఏర్పాట్లు, సౌకర్యాలు,సి సి కెమెరా ల ద్వారా పరిశీలిస్తూ పలు సూచనలు చేశారు. జయంతి ఉత్సవాల ప్రత్యేక అధికారి, శ్రీనివాసరావు, ఈవో శ్రీకాంత్‌రావు, డిఎస్పీ రఘుచం దర్, సీఐ నీలం రవి,ఎస్ ఐ నరేష్ కుమార్ తదితరులు నిరంతరం కొండపైన పర్యవేక్షిస్తున్నారు.వివిధ ప్రాంతాల నుంచి తండోపతండాలు గా భారీ వర్షం లోనైనా కొండపైకి చేరుకున్న దీక్షాపరులు, కొండగట్టు కు తరలివస్తుండడంతో కొండంతా కాషాయమయంగా మారింది. రామనామంతో అంజన్న సన్నిధి మారుమోగుతుంది. వైశాఖ బహుళ దశమి పూర్వాభాద్ర నక్షత్రంలో జన్మించిన రోజున హనుమాన్ పెద్ద జయంతిని నిర్వహించడం ఆనవా యితీగా వస్తుంది. కాగా జయంతి ఉత్సవాల్లో భాగంగా గురువారం స్వామి వారికి అభిషేకం, పట్టువ స్త్రలంకరణ అలంకారం చేస్తారు. ఆలయ అర్చకులు, స్వామి వారి మూల విరాట్ కు పంచామృతాల తో అభిషేకించి, పట్టు వస్త్రాలతో అలంకరించి, ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ప్రతిరోజు సాయంకాలం ఆలయ ఆవరణలో భక్తులు భజన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

సీసీ కెమెరా పరిశీలన, ద్వారా పరియేవేక్షణ..... ఈ ఉత్సవాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులు పటిష్ట భద్రత కోసం ఏర్పాటు చేశారు. దీనిలో భాగంగా జిల్లా కలెక్టర్ సత్యప్రసాఫ్, ఎస్పీ అశోక్ కుమార్ బుధవారం అర్ధరాత్రి వరకు భద్రత ఏర్పాట్లను తనిఖీ చేశారు. భక్తులను వసతుల గూర్చి అడిగి తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... CCTV ద్వారా నిరంతరం పర్యవేక్షిస్తూ సిబ్బందికి వైర్లెస్ సెట్ ద్వారా, సూచనలు చేస్తున్నామన్నారు .ఉత్సవమూర్తులకు" ప్రత్యేక పూజలు, హోమాలు " స్వామివారి ఆలయంలో పెద్ద జయంతి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. యాగశాలలో ప్రతిష్ఠించిన ఉత్సవమూర్తులకు బుధవారం ఉదయం నుంచి రాత్రి వరకు ఆలయ అర్చకులు, వేద పండితులు వివిధ పూజ కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు .



- భారీ వర్షంలో కొండకు చేరిన దీక్ష పరులు
- కొండంతా... కాషాయమయం





# నా రాజకీయ జీవితం నల్లేరు నడక కాదు..

స్థలాన్ని సేకరించానని నేను అన్నాన అని పేర్కొన్నారు. నా పార్టీ కార్యాలం కోసం నేను ఎన్నడూ చేయలేదు.. బీ ఆర్ ఎస్ పార్టీ కార్యాలయం కోసం ఎకరం భూమి కేటాయించుకున్నావా లేదా.. యావర్ రోడ్డు పై ట్రాఫిక్ తగ్గించేందుకు బై పాస్ రోడ్డు వేశాను. యావర్ రోడ్డు వెడల్పు కోసం తీర్మానం చేస్తే తొక్కి పెట్టారు. అందరినీ ఒప్పించి, మెప్పించి యావర రోడ్డు వెడల్పు చేసిన ఉన్నది మాట్లాడితే ఉలిక్కి పడుతావా . నా రాజకీయ జీవితం నల్లేరు నడక కాదు.. మీ అంత అదృష్ట వంతుడిని కాదు తెలిపారు. పోరాట స్ఫూర్తితో ప్రజా జీవితంలో కొన సాగుతున్ననాని కాంగ్రెస్ మాదే ఉన్న పార్టీలు అన్ని నీవేజనతా పార్టీ, ఎక్కడ ఏపార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ నీది ఘాటు వ్యాఖ్యలు చేశారు. కవిత సంజయ్ ను గెలిపించేందుకు కాలుకు బలుపా కట్టుకుని గెలిపించిందన్నారు. అంతర్ గాం లో ఎంత మెజార్టీ తీసుకు వచ్చినవి చెప్పాలన్నారు. ప్రజలు ఎవరికి బాధ్యత అప్పగిస్తే అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు చేత కదా వ్యక్తి గత ప్రయోజనాలే అభివృద్ధి అంటే దానికి ఎవరు జవాబు చెప్పలేరాని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉన్న పార్టీ.. ఇందిరా, రాజీవ్ గాంధీ స్ఫూర్తి తో పార్టీ పటిష్టత కోసం కృషి చేస్తున్నామని, మానసికంగా గురి చేస్తే రాజీనామా చేస్తే చట్టంలో లోపాన్ని ఆసరా చేసుకొని బలహీన వర్గాలకు చెందాల్సిన అధికారం ఉన్నత వర్గాలకు కట్టబెట్టింది ఎవరు అని ప్రశ్నించారు. జగిత్యాల మున్సిపల్ ఛైర్పర్సన్ పదవి, మండల పరిషత్ పదవి హక్కులను కాలరాసి మాట్లాడితే ఎలా.. రాజకీయంగా అత్యధికంగా బీ ఫారం తీసుకోవడం ఎంత అనుబంధం ఉంటే వస్తుంది..14 సార్లు పోటీ చేసిన.. అత్యధికంగా గెలిసింది నేను.. ఓడింది నేను.. అన్నారు. నర్సింగ్ పూర్ లో గత ప్రభుత్వంలో 100 ఎకరాలు అన్యాక్రతం అయితే ఉలుకు లేదు.. పలుకు లేదు.. నేను ప్రభుత్వ భూమిని కాపాడిన తప్పు మీరు ఏమైనా కాపాడార.. ప్రజా జీవితం ఒక పోరాటంగా భావిస్తానాని తెలిపారు. వ్యక్తిగత ప్రయోజనాలకోసం కాళ్లల్ల కట్టే పెట్టీ, అభివృద్ధి కోసం అంటే ఎలా.. అని నిలదీశారు..

# ముగింపు దశకు కొనుగోళ్లు..

- **జిల్లా గ్రామీణభివృద్ధి శాఖ అధికారి రఘువరణ్**



**కలం జ్యోతి, జగిత్యాల:** ఐకేపీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు సంబందించి కొనుగోళ్ల ప్రక్రియ ముగింపు దశకు వచ్చాయని జిల్లా గ్రామీణభివృద్ధి శాఖ అధికారి రఘువరణ్ అన్నారు. బుధవారం జగిత్యాల రూరల్ మండలం పోరండ్ల ఐకేపీ కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. కేంద్రంలో కొనుగోలు ప్రక్రియ, రవాణా, టాబ్ డేటా తదితర అంశాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ జిల్లా లో ఐకేపీ 137 కొనుగోలు కేంద్రాలకు గాను 65 కేంద్రాలను ముగించడం జరిగిందని, మిగతా కేంద్రాలను త్వరిత గతిన ముగించడం జరుగుతుందని, ఇప్పటివరకు 11,51,922.00 క్వింటాళ్ల ధాన్యం సేకరించడం జరిగిందని, వాతావరణం పరిస్థితుల దృష్ట్యా నిర్వాహకులు, రైతులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.అంతకుముందు గుల్లపేట ఐకేపీ కొనుగోలు కేంద్రాన్ని జిల్లా మార్కెటింగ్ డిపియం మల్లేశం, ఫైనాన్స్ డిపియం విజయ భారతి సందర్శించి కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. ఎపియం వి.గంగాధర్, సిసి. రవీందర్, శ్రీనివాస్, వివోఏలు రమ, జ్యోతి, కమిటీ సభ్యులు, రైతులు తదితరులున్నారు.



## రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల. వెంకట్రావుపల్లి గ్రామంలో చిరుతల రామాయణం నాటక కళా ప్రదర్శన పూజ సామాగ్రి కై 10555 వెల రూపాయాల విరాళం అందజేసిన బెంద్రం.తిరుపతి రెడ్డి

**కలం జ్యోతి ఇల్లంతకుంట**మండల లోని వేంకట్రావుపల్లి గ్రామంలో చిరుతల రామాయణం నాటక కళా ప్రదర్శన నిర్వహిస్తున్న శ్రీ పవన సుత భజన భక్త మండలికి పూజ సామాగ్రి కొరకై 10555 వేల ఐదు వందల యాభై ఐదు రూపాయలు విరాళాన్ని BTR FOUNDATION ద్వారా అందజేసిన బెంద్రం.తిరుపతి రెడ్డి ఫౌండేషన్ వ్యవస్థాపకులు మాట్లాడతా.. గ్రామాల్లో ఈలాంటి భక్తీ కళా ప్రదర్శనలు ప్రదర్శించడంతో. ప్రజలకు మంచి , చెడుల గురించి, పాప పుణ్యాలు గుర్చి, నీతి నిజాయితీల గుర్చి, ధర్మ అధర్మం ల గూర్చి, తల్లి దండ్రులు పిల్లలు ఎలా ఉండాలో, అన్నదమ్ములు, భార్యాభర్తలు ఎలా కలసి వుండాలో, పాలకులు ప్రజలతో ఎలా వుండాలో పూర్తిగా మన నిత్యా జీవితంలో ఏమి చేయాలో ఏం చేయకూడదో అన్ని విషయాలు సంగ్రమగా తెలిపేదే శ్రీ రామాయణము ఇటువంటి చిరుతల రామాయణన్ని ఒక్కసారి మనిసి పూర్తిగా వింటే. జీవితంలో ఎలాంటి తప్పులు చేయరు, రామాయణాన్ని అన్నీ గ్రామాల్లో ప్రదర్శించలి

**మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ దేశానికి అందించిన సేవలు వెల కట్టలేనివి వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసిన హత్నూర కాంగ్రెస్ పార్టీ నాయకులు కలం జ్యోతి నర్సాపూర్**



# తడిసిన ధాన్యం కొనాలంటూ రాస్తా రోకో

**కలం జ్యోతి, నిర్మల్:**ఇటీవలి అకాల వర్షాల కారణంగా తడిసిన ధాన్యం ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలంటూ బి ఆర్ ఎస్ ఆధ్వర్యంలో భైంసా రహదారిపై అర్లి క్రాస్ రోడ్డు వద్ద రాస్తా రోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం సకాలంలో ధాన్యం కొనుగోలు చేయని కారణంగా రైతుల ధాన్యం కల్లాల్లో తడిచి పోయిందని ఆరోపించారు. వెంటనే ప్రభుత్వం స్పందించి ఈ తడిచిన ధాన్యం కొనుగోలు చేయాలని, నష్టపోయిన రైతులకు రూ.10 వేలు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.

హత్నూర నూతనంగా వచ్చిన ఎస్సై శ్రీధర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న హత్నూర బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు రామచంద్ర రెడ్డి
కలం జ్యోతి నర్సాపూర్




## హత్నూర సబ్ ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన శ్రీధర్ రెడ్డి

**కలం జ్యోతి నర్సాపూర్** నర్సాపూర్ నియోజకవర్గంలో ని హత్నూర మండలానికి నూతన ఎస్సైగా శ్రీధర్ రెడ్డి బాధ్యతలు చేపట్టారు ఆయనకు హత్నూర మండల్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు రామచంద్ర రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు నరసింహారెడ్డి చందాపూర్ కోపరేట్ సొసైటీ డైరెక్టర్ కృష్ణ నాయకులు ఇబ్రహీం రమేష్ తదితరులు పాల్గొన్నారు



## సమీకృత వ్యవసాయం శ్రేయస్కరం

### కలెక్టర్ అభిలాష అభినవ్

**కలం జ్యోతి, నిర్మల్:**రైతులు సమగ్ర సమీకృత వ్యవసాయ విధానాల వైపు దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. జిల్లా లోని ముధోల్ మండలంలోని తరోడ గ్రామంలో మహిళా రైతు అర్షియా బేగం నిర్వహిస్తున్న వ్యవసాయ క్షేత్రాన్ని ఆమె బుధవారం పరిశీలించారు. ఈ క్షేత్రంలో ఐకెపి, నరేగా నిధులతో రూ.2 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన కొరమీను చేపల కుంటను, అలాగే చేపల ఆహారంగా ఉపయోగించే అజోల్ల పాండ్, పశువుల పాకలు, కూరగాయల తోటలను కలెక్టర్ పరిశీలించారు. చిన్న స్థలంలో చేపల పెంపకం ద్వారా ఎక్కువ లాభాలు పొంద వచ్చని తెలిపారు. తక్కువ పెట్టుబడి, తక్కువ శ్రమతో సంవత్సరానికి రూ.4 లక్షల వరకు ఆదాయం రావచ్చన్నారు. అజోల్ల, సేంద్రీయ విధానాలతో చేపల పెంపకం, కూరగాయల సాగు చేస్తున్న రైతును కలెక్టర్ అభినందించారు. ఆసక్తి ఉన్న ఇతర రైతులు కూడా ఈ క్షేత్రాన్ని సందర్శించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రోత్సాహకాలను ఉపయోగించుకుని ఎక్కువ మంది రైతులు ఈ విధానాలను అనుసరించాలన్నారు. స్వయం సహాయ సంఘాలు కోల్డ్ స్టోరేజీల ఏర్పాటు దిశగా పని చేయాలన్నారు. ఈ సందర్భంగా సంచార భూసార పరీక్ష యంత్రం పనితీరును అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ఈ యంత్రాల ద్వారా భూసార పరీక్షలు త్వరగా, తక్కువ ఖర్చుతో పూర్తవుతాయని తెలిపారు. ఈ క్షేత్ర సందర్శనలో భైంసా ఆర్డీవో కోమల్‌రెడ్డి, డీఆర్‌డీవో విజయ లక్ష్మి, తహసీల్దార్ శ్రీలత, ఎంపీడీవో శివకుమార్, ఇతర అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



## మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ దేశానికి అందించిన సేవలు వెల కట్టలేనివి

**కలం జ్యోతి నర్సాపూర్** మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ దేశానికి అందించిన సేవలు వెల కట్టలేనివి వర్ధంతి సందర్భంగా హత్నూర మండల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ దేశానికి అందించిన సేవలు వెలకట్టలేని అని వారు అన్నారు రాజీవ్ గాంధీ కుటుంబ సభ్యులు దేశం కోసం దేశ ప్రజల కోసం ఎన్నో త్యాగాలు చేశారని చివరకు ప్రాణాలను కూడా పోగొట్టుకున్నారని వారు గుర్తు చేశారు రాజీవ్ గాంధీ ప్రధానిగా ఉన్నప్పుడు ఎన్నో నిర్ణయాలు తీసుకొని అందులో ముఖ్యంగా 18 సంవత్సరాల నుండి యువతీ యువకులకు ఓటు హక్కును కల్పించారని ఆయన వారు వారు తెలిపారు ఆయన చూపిన మార్గంలో నిరుపేద కుటుంబాలకు ఎప్పుడు పార్టీ సేవ చేస్తూనే ఉంటుందని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో దౌల్తాబాద్ తాజా మాజీ సర్పంచ్ వెంకటేశం హత్నూర మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కృష్ణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం కార్యదర్శి ఎం ఏ అకీమ్ దౌల్తాబాద్ తాజా మాజీ గ్రామపంచాయతీ సభ్యులు అజీజ్ నర్సాపూర్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అడిగే సాయికుమార్. నర్సాపూర్ యూత్ కాంగ్రెస్ నాయకులు ప్రసాద్ నాయకులు సుధాకర్ రెడ్డి శ్రీకాంత్ సాయిలు జోగయ్య తదితరులు పాల్గొన్నారు

## భూ సమస్యల సత్వర పరిష్కారానికి చర్యలు

### కలెక్టర్ అభిలాష అభినవ్



**కలం జ్యోతి, నిర్మల్:**భూసమస్యల అభ్యర్థనలను పరిష్కార ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులకు సూచించారు. భూభారతి చట్టాన్ని పైలట్ ప్రాజెక్టుగా అమలు చేస్తున్న కుంటాల మండలంలో నిర్వహించిన గ్రామ రెవెన్యూ సదస్సులు విజయవంతంగా పూర్తయ్యాయి. ఈ క్రమంలో కలెక్టర్ కుంటాల తహసీల్దార్ కార్యాలయంలో సమీక్ష సమావేశం బుధవారం నిర్వహించారు. మండలంలోని 16 రెవెన్యూ గ్రామాల్లో నిర్వహించిన రెవెన్యూ సదస్సుల ద్వారా మొత్తం 667 భూ సంబంధిత దరఖాస్తులు స్వీకరించినట్లు కలెక్టర్ వెల్లడించారు. మిస్సింగ్ సర్వే నంబర్లు, సాదా బైదామా,పేరు, చిరునామా మార్పులు, తప్పుల సవరణలు, మ్యూటేషన్ వంటి సమస్యలు తదితర అంశాలపై వచ్చిన దరఖాస్తులపై అధికారులు వివరాలను కలెక్టర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తుదారులకు నోటీసులు జారీ చేసి, ఇరు పక్షాల సమక్షంలో పారదర్శక విచారణ జరిపి సమస్యలు పరిష్కరించాలని సూచించారు. ప్రజల భూములకు సంబంధించిన సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు గురువారం నుంచే చర్యలు చేపట్టాలన్నారు. దరఖాస్తుదారులను పిలిపించి, రోజువారీగా పరిష్కరించిన దరఖాస్తుల వివరాలను నివేదిక రూపంలో సమర్పించాలని ఆదేశించారు. పారదర్శకంగా, ప్రభుత్వ నిబంధనల ప్రకారం సేవలు అందించడంతో పాటు, ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న భూభారతి చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాల్సిన బాధ్యత రెవెన్యూ అధికారులపై ఉందని కలెక్టర్ తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీఓ కోమల్ రెడ్డి, తహసీల్దార్లు కమల్ సింగ్, ప్రవీణ్ కుమార్, ఏజాజ్ అహ్మద్, రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

కలంజ్యోతి

గురువారం 22.05.2025 General News






# నా రాజకీయ జీవితం నల్లేరు నడక కాదు..

3లో

## మీ అంత అదృష్ట వంతుడిని కాదు...

**కలం జ్యోతి, జగిత్యాల:** నా రాజకీయ జీవితం నల్లేరు నడక కాదని ప్రజా జీవితం ఒక పోరాటంగా భావిస్తానని, మీ అంత అదృష్ట వంతుడిని కాదని మాజీ మంత్రి టీ జీవన్ రెడ్డి ఆసక్తి కర వాక్యాలు చేశారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్లో మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లా డారు. గాంధీభవన్ లో

స్థానిక ఎమ్మెల్యే అంశం చర్చకు రావడంతో చట్ట సభలకు ఎంపి కయ్యే అభ్యర్థులు ఏ పార్టీ వారు అనేది స్పీకర్ మాత్రమే నిర్ణయం చెప్పగలరుని చెప్పాను తప్ప నేను ఏదో సహనం కోల్పోయిన.. అసహనంగా మాట్లాడుతున్న అం టున్నారు. నేను ఎక్కడ సహనం కోల్పోయిన రాజీవ్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ లో చేరిన 40 ఏళ్లుగా పార్టీ కోసం పని చేస్తున్న అని చెప్పడానికి గర్వంగా ఉందన్నారు. అత్యధిక సార్లు బీ ఫారం పొందిన. అత్యధికంగా బీ ఫారం పొందడం కాంగ్రెసు పార్టీ తో నాకు ఉన్న అనుబంధం తెలి యజేస్తుందన్నారు. పార్లమెంట్ లో ఏ పరిస్థితిలో పోటీ చేయాల్సి వచ్చింది

జగిత్యాల శాసన సభ కు ఉప ఎన్నిక రావడంతో అప్పుడు కాంగ్రెస్ కు 24 సీట్లు మాత్రమే ఉండగా, రాష్ట్రం అంతా జగిత్యాల ఎన్నికలపై దృష్టి సారించిందని పేర్కొన్నారు.

1 లక్ష ఓట్లు పోలితే 54 వేల ఓట్లు మెజార్టీ సాధించిన.. జగిత్యాల ప్రజలకు నా పై ఉన్న అభిమా నమన్నారు. నేను గెలిసిన ఏ ఎన్నికల్లో అయినా జగిత్యాలలో మెజార్టీ వచ్చిందని, 1985 లో రాజకీయాలకు అతీతంగా ఓట్లు వేశారు. ప్రజల సమస్యల కోసం పాటుపడుతున్నానని ప్రజలు ఓట్లు వేసి గెలిపించారు. తెలంగాణ ఉద్యమం ఉదృతంగా సాగుతున్న సమయంలో కేసీఆర్ పై పోటీ చేశాను. గత ఎంపీ ఎన్నికల్లో మత పరంగా ఓటర్లను ప్రభావితం చేసిందని అందరికీ తెలుసున్నా రు. ఎమ్మెల్సి గా విద్యావంతుల ఏకైక ప్రతినిధిగా ఎన్నికయ్యాను. మహిళలు, నిరుద్యోగులు, ఉద్యోగుల సమస్యలు లేవనెత్తి పరి ష్కారానికి కృషి చేశాను. 2014 లో ఉత్తర తెలంగాణ లోని మూడు ఉమ్మడి జిల్లా ల నుండి ఏకైక ప్రతినిధినని, ప్రజల సమస్యలు పరిష్కారం కోసం ప్రభుత్వం పై ఒత్తిడి తెస్తూ. బీఆర్ఎస్ ప్రజా వ్యతిరేక విధానాలు వ్యతిరేకించిన



### ప్రజా జీవితం ఒక పోరాటంగా భావిస్తా...

ఒకే ఒక్కడిని ఆరోపించారు. విద్యుత్ అదనం వినియోగం కింద అదనపు డిపాజిట్ ప్రవేశపెడితే. వినీయోగదారులతో ధర్నా చేస్తే సిఎండి అదనపు డిపాజిట్ ఉప సంహరించుకున్నారని తెలిపారు. చిప్ లిక్కర్ విరమించుకోవాలని ఉద్యమించిన.. స్థానిక కాంగ్రెస్ నాయకులు అకుంఠిత దీక్షతతో పార్టీ కోసం పని చేస్తున్నారు. నేను వ్యక్తిగత ప్రయోజనాలతో ఎన్నడూ అధికార పార్టీ తో అంటకాగేందు కు ప్రయత్నం చేయలేదన్నారు. ప్రజల ప్రయోజనమే నా ప్రయో జనంగా భావించాను. ఎన్నడు వేరువలే.. కాంగ్రెస్ పార్టీ కార్యక ర్తల కష్టంతో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని సూచించారు. అభివృద్ధి అంటే డబుల్ బెడ్రూమ్ మినహా ఎమ్మెల్యే కు ఏది కనపడదా అని ప్రశ్నించా రు. ఉమ్మడి రాష్ట్రంలో 4000 ఇళ్ల నిర్మాణాలు హైదరాబాద్ మినహా ఎక్కడ చేపట్టలేదు.

నిరుపేదల సొంత ఇంటి కల నెరవేర్చాలని నూకపెల్లి లో భూసేకరణ చేసి 4000 ఇళ్లు మంజూరు చేశారని తెలిపారు. పురోగతి లో ఉన్న ఇల్లు పూర్తి చేస్తే పూర్తి అయ్యేవి ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేస్తే కాంగ్రెస్ పార్టీ కి ఎక్కడ పేరు వస్తాధో అని డబుల్ బెడ్రూమ్ తెర పైకి తీసుకు వచ్చారని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్లు కొన్ని కూల్చివేసి. డబుల్ బెడ్రూమ్ నిర్మాణం చేపట్టారు. కవిత జగి త్యాలలో మా ఎమ్మెల్యే సంజయన్న అని అన్నది నిజమా అబద్ధమా.. డబుల్ బెడ్రూమ్ ఇళ్ల నిర్మాణాలను తెర పైకి తీసుకు వచ్చింది జీవన్ రెడ్డి అభివృద్ధి రెండు రకాలు సాధా రణంగా చేసే అభివృద్ధి అవుతుం దన్నారు. జగిత్యాలలో మెడికల్ కళాశాల ఏర్పాటు సాధారణం జిల్లాకో మిషన్ కాకతీయ అనేది ఒక పాలసీ కూకట్పల్లి తర్వాత బయట ఏర్పాటు చేసిన కలశాల జేఎన్టియూ అగ్రికల్చర్ కలశాల



## నివాళులు అర్పించి, పరామర్శించిన..ఎమ్మెల్యే

**కలం జ్యోతి, మల్యాల :** మండల కేంద్రానికి చెందిన పొన్నం మనోజ్ గౌడ్ ఇటీవల పోలాండ్ దేశం లో రోడ్డు ప్రమాదం లో మర ణించారు. ఈ సందర్భంగా చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యం గారు ప్రత్యేక చొరవ తీసుకొని పోలాండ్ ఎంబసీ తో మాట్లాడి వారం రోజులలో మనోజ్ భౌతిక దేహాన్ని గ్రామానికి తెప్పించారు. మనోజ్ భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రభుత్వం తరుపున భవిష్యత్తు లో అన్ని రకాల సహాయలు అందజేస్తామని ఎమ్మెల్యే అన్నారు. జిల్లా యూత్ అధ్యక్షులు ముత్యం శంకర్ గౌడ్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శనిగారపు తిరుపతి, సంత ప్రకాష్ రెడ్డి, బట్టు విజయ్, మిలిటరీ శీను, కంచర్ల లక్ష్మణ చారి , నేరెళ్ల సతీష్ రెడ్డి ,కిషన్ రెడ్డి , అరుణ్ తదితరులు ఉన్నారు.



## పాలకుర్తిలో రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు

- **నివాళులర్పించిన పాలకుర్తి కాంగ్రెస్ ఇంచార్జ్ శ్రీమతి ఝాన్సి రాజేందర్ రెడ్డి**

**కలం జ్యోతి, జగిత్యాల:**భారత మాజీ ప్రధాని యువ భారత్ శిల్పి రాజీవ్ గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని పాలకుర్తి మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలోఆయన విగ్రహానికిపాలకుర్తి కాంగ్రెస్ ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డిపూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు మహిళలు యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రాజీవ్ గాంధీ సేవలను స్మరించుకుంటూ దేశ అభివృద్ధికి ఆయన చేసిన కృషిని గుర్తు చేశారుఈ సందర్భంగా ఝాన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ* రాజీవ్ గాంధీ భారతదేశానికి నూతన దిశను చూపిన మహానాయకుడు. 21వ శతాబ్దం భారతానికి తగిన సాం కేతికత ఐటీ విప్లవం యువతలో నూతన ఆశలు నూరిపోసిన వ్యక్తి గ్రామీణ అభివృద్ధి విద్య ఆరోగ్యం రంగాల్లో ఆయన దూరదృష్టితో అమలు చేసిన పథకాలు ఇవాళా కూడా దేశానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయి.ప్రజాస్వామ్యాన్ని గౌరవించిన రాజీవ్ గాంధీ గ్రామ పంచాయతీ వ్యవస్థను బలపరిచారు. ఆయన చూపిన మార్గాన్ని అనుసరిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆయన కలలను సాకారం చేయడంలో ముందుండి నడుస్తోంది అన్నారు.ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.